
# వైద్య నారాయణం

## ఆరోగ్య సమాచార స్రవంతి

చీఫ్ పేట్రన్ డా. పి.నారాయణ





**మర్రి విత్తనం చాలా చిన్నది. చెట్టు రూపం దాల్చాక చాలా పెద్దది. మంచి ఆలోచన చిన్నదైనా దానివల్ల జరిగే మంచి అంతా ఇంతా కాదు. నారాయణ వైద్యవిద్య సంస్థ ఆవిర్భావం దీనికి మంచి ఉదాహరణ.**

1999లో ప్రారంభమైన ఈ వైద్య విద్యా సంస్థ శాఖోపశాఖలుగా విస్తరించింది. వైద్య కళాశాలలో అండర్ గ్రాడ్యుయేషన్ (ఎంబీబీఎస్), పోస్టు గ్రాడ్యుయేషన్ (ఎండీ, ఎంఎస్), సూపర్ స్పెషాలిటీ సౌకర్యాలు (డీఎం, ఎంసీహెచ్) కోర్సులొచ్చాయి. దంత వైద్య కళాశాలలో అండర్ గ్రాడ్యుయేషన్ (బీడీఎస్) పోస్టు గ్రాడ్యుయేషన్ (ఎండీఎస్) కోర్సులొచ్చాయి. నర్సింగ్ కళాశాలలో (ఎ.ఎన్.ఎం, జి.ఎన్.ఎం. బీఎస్సీ, పీపీబీఎస్సీ, ఎంఎస్సీ నర్సింగ్) కోర్సులు ఏర్పడ్డాయి. ఫిజియో థెరపీలో (బీపీటి, ఎంపీటి) ఫార్మశీలో బీఫార్మశీ, ఎం ఫార్మశీ, ఫార్మడీ, పారా మెడికల్ కోర్సులతో పాటు యోగా, నేచురోపతి వైద్యసేవలు విస్తరించాయి. అత్యున్నత ప్రమాణాలు సాధించాయి. వైద్య కళాశాలకు అనుసంధానమైన నారాయణ వైద్యశాల 'సత్వరసేవే లక్ష్యంగా, ఆరోగ్య పరిరక్షణే సర్వస్వంగా' సేవకు ప్రతీకగా నిలిచింది. నెల్లూరు జిల్లాతో పాటు పొరుగునున్న జిల్లాలకు ఒక ప్రాంతీయ వైద్య కేంద్రంగా మారింది నారాయణ వైద్యశాల. ప్రస్తుతం ఏదైనా ఒక వ్యాధికి డాక్టర్ని సంప్రదించాలంటే కనీసం 50 రూపాయలైనా ఫీజు చెల్లించాలి. అలాగే వ్యాధి తీవ్రత ఎక్కువై వైద్యశాలలో చేరితే బెడ్‌ఛార్జి, డాక్టర్ ఛార్జీ, నర్సింగు, ఇతర ఛార్జీలు కలిపి కనీసం రూ. 600 నుంచి 700 వరకు చెల్లించాలి. అలాంటిది కేవలం రూ.10 నామమాత్రపు ఫీజుతో నారాయణలో నిష్ణాతులైన ప్రత్యేక వైద్య నిపుణులతో వైద్య చికిత్స చేయించుకోవచ్చు. ఆస్పత్రిలో చేరితే డాక్టరు, నర్సింగు, బెడ్ చార్జీలు పూర్తిగా ఉచితం.

నారాయణ వైద్య కళాశాలలో అన్ని వర్గాలవారికి ఎన్నో పథకాలు ఉన్నాయి. గర్భిణుల కోసం నారాయణ ప్రసూతిసేవ, చిన్నారుల ఆరోగ్యానికి ఆరోగ్యమస్తు, క్యాన్సర్ వ్యాధి నిర్ధారణకు అస్త్ర, పథకాలు ఉపయోగపడుతున్నాయి. ఏదో ఒక ప్రాంతంలో ప్రతిరోజు ఉచిత వైద్య శిబిరాలు, ఆరోగ్య అవగాహన సదస్సులు నిర్వహిస్తోంది. 1500 గ్రామాలకు ఉచిత రవాణ సౌకర్యంతో పాటు ఇంకా ఎన్నో సేవా మార్గాలను అవలంబిస్తోంది. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోన్న ఆరోగ్యశ్రీ పథకం అమలులో నారాయణ ఆస్పత్రి అగ్రగామి. మెట్రోపాలిటన్ నగరాలకు దీటుగా వైద్యసేవలు అందిస్తోంది నారాయణ వైద్యశాల. ఇంతటి కృషి వెనుక వ్యవస్థాపకులు డాక్టరు నారాయణ గారి ఆలోచన పట్టుదల, ప్రణాళికలే కారణం. ఆస్పత్రి బహుముఖ అభివృద్ధి వెనుక ఆయన మేథోమథనం ఉంది. అద్భుత నాయకత్వం ఉంది. వీటన్నింటికి మించి గొప్ప సేవాభావం ఇమిడి ఉంది. ఇన్ని ప్రత్యేకతలు సంతరించుకున్న అద్భుతమైన నారాయణ వైద్యశాల సమాచారాన్ని ప్రజలకు ఎప్పటికప్పుడు తెలియజేయాలనే ఉద్దేశంతోనే 'వైద్య నారాయణం' చైతన్య సంచికగా మీ ముందుకొస్తోంది. ఇక దాన్ని ఉపయోగించుకోవడమే తరువాయి.


యాంత్రిక అద్భుతాలు - 2లో.. శస్త్ర విజయాలు - 3లో..

ప్రశ్నకు సమాధానం - 4లో.. తెలుసుకుందాం -5లో..

వైద్య ఆచార్య,

వైద్యశాలలోని విభాగాలు - అధికారులు - 6లో..

కొత్త బలగం - స్పందన - 7లో..

అద్భుత పథకాలు - 8లో



ఆగస్టు 2013 | మొదటి సంచిక | వెల అమూల్యం

# యాంత్రిక అద్భుతాలు

## 3టెస్లా ఎంఆర్ఐ



- ఆంధ్రప్రదేశ్‌లో (హైదరాబాద్, వైజాగ్ మినహా) మొట్టమొదటి 3 టెస్లా ఎంఆర్ఐ
- దక్షిణ భారతదేశంలో  అత్యంత సామర్థ్యం కలిగిన అధునాతన యంత్రం
- అతి తక్కువ సమయంలో శరీరంలోని ప్రతియొక్క భాగాన్ని స్కానింగ్ చేయగలదు.
- కోస్తా, రాయలసీమ జిల్లాలో మొట్టమొదటి ఎం.ఆర్.ఐ మిషన్.
- కీళ్ళ  అరుగుదలను అతి త్వరగా నిర్ధారించగలదు.
- ఎం.ఆర్.సి.పి. అతి తక్కువ సమయంలో చేస్తుంది.
- గుండె, ఊపిరితిత్తులు, కిడ్నీల రక్త నాళాలను 3డి ద్వారా 15 సెకన్లలో ఫోటోలు తీసి వాటి లోపాలను సులభంగా గుర్తించవచ్చు.
- ఈ ఎం.ఆర్.ఐ ద్వారా యాంజియోగ్రామ్‌లు నిర్వహించుకునే సదుపాయం ఉంది.

## 128 మల్టిస్లైస్ 3డి సి.టి. స్కాన్



దక్షిణ భారతదేశంలో అత్యంత సామర్థ్యం కలిగిన అధునాతన యంత్రం


- 1 ఎం.ఎం. కన్నా తక్కువ పరిమాణంలో ఉన్న వాటిని కూడా గుర్తించగలిగిన సామర్థ్యం దీనికుంది.
- గుండె, కాలేయం, కిడ్నీని 3.డిలో ఫోటోలు తీసి వాటి లోపాలను  సులభంగా గుర్తించవచ్చు.
- ఎక్కువ నాణ్యత, తక్కువ సమయం దీని ప్రత్యేకత.
- అన్ని రకాల యాంజియోగ్రామ్‌లు నిర్వహించే సౌకర్యం.



## 4డి అల్ట్రాసౌండ్ స్కానింగ్

1. క్లెఫ్ట్  లిప్ (మొర్రి పెదవి), క్లెఫ్ట్ ప్యాలెట్ (అంగిటి గ్రహణం), వంటి అతి చిన్న లోపాలను కూడా గుర్తించ గలిగే పరికరం
2. గర్భస్థ శిశువు ముఖ చిత్రాన్ని చూపించగలుగుతుంది.
3. గర్భస్థ శిశువు దోషాలను నిక్కచ్చిగా ఎక్కడ ఎంత పరిమాణంలో దోషం ఉందనేది నిర్ధారిస్తుంది.
4. గర్భస్థ శిశువు ప్రతి కదలికను క్షుణ్ణంగా చూపించగల్గుతుంది.
5. గర్భస్థ శిశువు శరీర నిర్మాణ స్థితిని తెలియబరుస్తుంది. రక్తనాళాలు, నరాలు, ఎముకల వివరాలను కూడా పూర్తిగా తెలియబరుస్తుంది.

ఎటువంటి క్లిష్టమైన వ్యాధినైనా తెలుసుకోవడానికి నారాయణ వైద్యశాలలో అధునాతన యంత్రాలు సిద్ధంగా ఉన్నాయి. వీటి పనితీరును గమనిస్తే అద్భుతాలు గోచరిస్తాయి. ఆ వైనమేమిటో గమనించండి.


గర్భస్థ శిశువు ముఖ చిత్రాలు


# శస్త్ర విజయాలు



చికిత్సకు ముందు..

## 'నారాయణ'లో బేరియాట్రిక్ సర్జరి

64 ఏళ్ళ మహిళ బేరియాట్రిక్ సర్జరీ కోసం నారాయణ ఆసుపత్రికి వచ్చారు. ఆమె బరువు 82 కిలోలు, బి.పి షుగర్, మోకాళ్ళ నొప్పులతో బాధపడేవారు. డాక్టర్ శ్రీరామ్ సతీష్ ఆమెను పరీక్షించి లాప్రోస్కోపిక్ స్లీవ్ గ్యాస్ట్రెక్టమి అపరేషన్ చేశారు దీంతో ఆమె 52 కిలోలకు తగ్గారు. మోకాళ్ళ నొప్పులు కూడా తగ్గాయి, బి.పి మాత్రలు లేకుండానే సాధారణ స్థితికి వచ్చింది, షుగరు ఇన్సులిన్ లేకుండా మాత్రలతోనే కంట్రోల్ అయినది, ఈమె గత పది ఏళ్ళ నుండి ఇన్సులిన్ వాడుతున్నారు. అధిక బరువు ఉన్నవారికి చేసే ఆపరేషన్ ను బేరియాట్రిక్ సర్జరీ అంటారు. ఇందులో చాలా రకాలు ఉన్నాయి, వీటి ద్వారా 6 నెలల్లో 25 నుంచి 55 కిలోల వరకు బరువు తగ్గవచ్చు. 3 నుంచి 4 రోజులు ఆసుపత్రిలో ఉంటే సరిపోతుంది, ఈ ఆపరేషన్ మరుసటి రోజే వారి పనులు చేసుకోవచ్చు. ఈ ఆపరేషన్ వలన 60 శాతం మంది రోగుల బి.పి సాధారణ స్థితికి వస్తుంది, 50 శాతం మందికి మధుమేహాన్ని నియంత్రించవచ్చు, మోకాళ్ళనొప్పులు, గుండె జబ్బులు, కొలెస్ట్రాల్ స్థితిని కంట్రోల్ చెయ్యవచ్చు. 64 ఏళ్ళ మహిళ అపరేషన్ తరువాత చాలా హాయిగా ఉన్నారు. మెట్రోపాలిటన్ నగరాలతో పాటు ఇప్పుడు నారాయణ ఆసుపత్రిలో ఈ సౌకర్యం అందుబాటులో ఉంది.





చికిత్స తర్వాత..

## పుర్రెకు శస్త్ర చికిత్స

60 ఏళ్ల వ్యక్తి న్యూరోసర్జన్ డాక్టర్ హరీషాను కలిశారు. ఆయన పరీక్షలన్నీ పూర్తి చేసిన తరువాత అతని తల ఎడమవైపు పుర్రె భాగం నుంచి ఒక గడ్డ పెరిగినట్లు గమనించారు.

దాని వలన ఎటువంటి నొప్పి లేనందున ఆ విషయము రోగికి తెలియలేదు.





ఆపరేషన్‌చేసి తొలగించిన గడ్డ

దానిని తల ఎడమ భాగం వైపు గల పుర్రె ఎముకను కోసి ఆ గడ్డను తొలగించారు. కృత్రిమ పుర్రె ఎముకను అమర్చారు. ఆ గడ్డ సుమారు ఆరేడు కిలోల బరువుంది. ఆపరేషన్ తర్వాత రోగికి అంతకు ముందు ఉన్న వాంతులు, తీవ్రమైన తల నొప్పి, తలతిప్పడం తగ్గాయి. ఎడమ వైపు కాలు చేయి నీరసం, బలహీనత తగ్గింది. ఆరేళ్లుగా బాధిస్తూ వచ్చిన ఇవన్నీ జెయింట్ స్కల్ సర్జరీతో పూర్తిగా తగ్గాయి.

## గుండెకు అరుదైన ఆపరేషన్

సమస్య : హైపర్‌ట్రోఫిక్ కార్డియోమయోపతి(హెచ్.వో.సి.ఎం)

అంటే: గుండె కండరాల్లో వాపుతో ప్రాణాపాయ స్థితి.

దీనివల్ల: ఆయాసం, గుండెదడ

ఎవరికి: నెల్లూరు గ్రామీణ మండలం చింతారెడ్డిపాలెంలోని రత్నమ్మకు(30)కు


ఎప్పటి నుంచి: ఐదేళ్లుగా ఇబ్బంది, మందులు వాడినా ఫలితం లేదు.

ఏం చేశారు: గుండెకు రక్తాన్ని సరఫరా చేసే నాళాలను బంధించే ఆపరేషన్.

ఎలా : ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా

చేసిందెవరు: డాక్టరు భక్తవత్సలరెడ్డి బృందం

ఏమైంది: విజయం దక్కింది, బాధ తగ్గింది.




# శస్త్ర విజయాలు



చికిత్సకు ముందు..

## 'నారాయణ'లో బేరియాట్రిక్ సర్జరి

64 ఏళ్ళ మహిళ బేరియాట్రిక్ సర్జరీ కోసం నారాయణ ఆసుపత్రికి వచ్చారు. ఆమె బరువు 82 కిలోలు, బి.పి, షుగర్, మోకాళ్ళ నొప్పులతో బాధపడేవారు. డాక్టర్ శ్రీరామ్ సతీష్ ఆమెను పరీక్షించి లాప్రోస్కోపిక్ స్లీవ్ గ్యాస్ట్రెక్టమి అపరేషన్ చేశారు దీంతో ఆమె 52 కిలోలకు తగ్గారు. మోకాళ్ళ నొప్పులు కూడా తగ్గాయి, బి.పి మాత్రలు లేకుండానే సాధారణ స్థితికి వచ్చింది, షుగరు ఇన్సులిన్ లేకుండా మాత్రలతోనే కంట్రోల్ అయినది, ఈమె గత పది ఏళ్ళ నుండి ఇన్సులిన్ వాడుతున్నారు. అధిక బరువు ఉన్నవారికి చేసే ఆపరేషన్ ను బేరియాట్రిక్ సర్జరీ అంటారు. ఇందులో చాలా రకాలు ఉన్నాయి, వీటి ద్వారా 6 నెలల్లో 25 నుంచి 55 కిలోల వరకు బరువు తగ్గవచ్చు. 3 నుంచి 4 రోజులు ఆసుపత్రిలో ఉంటే సరిపోతుంది, ఈ ఆపరేషన్ మరుసటి రోజే వారి పనులు చేసుకోవచ్చు. ఈ ఆపరేషన్ వలన 60 శాతం మంది రోగుల బి.పి సాధారణ స్థితికి వస్తుంది, 50 శాతం మందికి మధుమేహాన్ని నియంత్రించవచ్చు, మోకాళ్ళనొప్పులు, గుండె జబ్బులు, కొలెస్ట్రాల్ స్థితిని కంట్రోల్ చెయ్యవచ్చు. 64 ఏళ్ళ మహిళ అపరేషన్ తరువాత చాలా హాయిగా ఉన్నారు. మెట్రోపాలిటన్ నగరాలతో పాటు ఇప్పుడు నారాయణ ఆసుపత్రిలో ఈ సౌకర్యం అందుబాటులో ఉంది.



చికిత్స తర్వాత..

## పుర్రెకు శస్త్ర చికిత్స

60 ఏళ్ల వ్యక్తి న్యూరోసర్జన్ డాక్టర్ హరీషాను కలిశారు. ఆయన పరీక్షలన్నీ పూర్తి చేసిన తరువాత అతని తల ఎడమవైపు పుర్రె భాగం నుంచి ఒక గడ్డ పెరిగినట్లు గమనించారు. దాని వలన ఎటువంటి నొప్పి లేనందున ఆ విషయము రోగికి తెలియలేదు. దానిని తల ఎడమ భాగం వైపు గల పుర్రె ఎముకను కోసి ఆ గడ్డను తొలగించారు. కృత్రిమ పుర్రె ఎముకను అమర్చారు. ఆ గడ్డ సుమారు ఆరేడు కిలోల బరువుంది. ఆపరేషన్ తర్వాత రోగికి అంతకు ముందు ఉన్న వాంతులు, తీవ్రమైన తల నొప్పి, తలతిప్పడం తగ్గాయి. ఎడమ వైపు కాలు చేయి నీరసం, బలహీనత తగ్గింది. ఆరేళ్లుగా బాధిస్తూ వచ్చిన ఇవన్నీ జెయింట్ స్కల్ సర్జరీతో పూర్తిగా తగ్గాయి.





ఆపరేషన్‌చేసి తొలగించిన గడ్డ

## గుండెకు అరుదైన ఆపరేషన్

సమస్య : హైపర్‌ట్రోఫిక్ కార్డియో మెయోపతి(హెచ్.వో.సి.ఎం)

అంటే: గుండె కండరాల్లో వాపుతో ప్రాణాపాయ స్థితి.

దీనివల్ల: ఆయాసం, గుండెదడ

ఎవరికి: నెల్లూరు గ్రామీణ మండలం చింతారెడ్డిపాలెంలోని రత్నమ్మకు(30)కు

ఎప్పటి నుంచి: ఐదేళ్లుగా ఇబ్బంది, మందులు వాడినా ఫలితం లేదు.

ఏం చేశారు: గుండెకు రక్తాన్ని సరఫరా చేసే నాళాలను బంధించే ఆపరేషన్.

ఎలా : ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా

చేసిందెవరు: డాక్టరు భక్తవత్సలరెడ్డి బృందం

ఏమైంది: విజయం దక్కింది, బాధ తగ్గింది.



# మోకాళ్ల నొప్పులతో సైక్లింగా?

-సుభాష్, కావలి

నా వయసు 48. నాకు మోకాళ్ల నొప్పులు ఎక్కువగా ఉన్నాయి. కొందరు సైక్లింగ్ చేయమని సలహా ఇస్తున్నారు. అప్పటికే నాకు మోకాళ్లనొప్పులు ఉన్నాయి కదా. మళ్లీ సైక్లింగ్ అంటే మోకాలి చిప్పలు మరింతగా అరిగి దెబ్బ తింటాయనిపిస్తోంది. ఈ విషయంలో నాకు తగిన సలహా ఇవ్వండి.

డాక్టరు కృష్ణమూర్తి, హెచ్‌వోడి, ఆర్థోపెడిక్స్

సైక్లింగ్ ఎక్సర్‌సైజ్ వల్ల లేదా సైకిల్ తొక్కడం వల్ల మోకాళ్లు మరింత దెబ్బతింటాయని మీలాగే చాలా మందిలో ఒక అపోహ ఉంది. నిజానికి మోకాళ్ల నొప్పుల నివారణకు సైక్లింగ్ చాలా మంచిది. మామూలుగా నడిచే సైకిల్ తొక్కినా, లేక ఒకేచోట స్థిరంగా ఉండే ఎక్సర్‌సైజ్ సైకిల్ తొక్కినా మీ బరువు మీ శరీరంపై పడదు. కాబట్టి మోకాళ్లపై శరీరం బరువు చాలావరకు తగ్గిపోతుంది. సైక్లింగ్‌లో పెడల్ తొక్కడం వల్ల మోకాళ్లు బాగా కదిలి మంచి ఎక్సర్‌సైజ్ అవుతుంది.

- ప్రదీప్, కావలి


కిడ్నీ వ్యాధితో బాధపడే అందరికి కాళ్ళువాపు, ముఖం వాపు, మూత్రం తక్కువగా రావడం ఉంటుందా

డా॥ కె.ప్రవీణ్ కుమార్, సీనియర్ నెఫ్రాలజిస్ట్

జవాబు: సగానికి పైగా కిడ్నీ వ్యాధులలో పై లక్షణాలేమి ఉండవు, సాధారణ పరీక్షలు చేయించుకునే సమయంలో కొంతమంది ఎటువంటి లక్షణాలు లేకుండానే కిడ్నీ వ్యాధి బయటపడుతుంది. కొన్ని దీర్ఘకాలిక కిడ్నీ వ్యాధులలో రాత్రిపూట మూత్రం ఎక్కువ రావడం, బి.పి సాధారణంగా ఉండటం, కాళ్లవాపు లేకుండా ఉండటం, రక్తహీనత, మొదలగు లక్షణాలే ఉంటాయి.

- ప్రమీల, మూలాపేట, నెల్లూరు

కిడ్నీ వ్యాధులు వంశపారంపర్యంగా వస్తాయా.



డా॥ కె.ప్రవీణ్ కుమార్, సీనియర్ నెఫ్రాలజిస్ట్

జవాబు: అవును, కొన్ని కిడ్నీ వ్యాధులు మన పూర్వీకుల నుండి వంశపారంపర్యంగా సంక్రమించే అవకాశం ఉంది. వీటిలో ముఖ్యంగా Polycistic Kidney Dieses, Hereditary Nephrities, Alport Syndrome మొదలుగునవి వంశపారంపర్యంగా సంక్రమిస్తాయి.

- పెంచలయ్య, రాపూరు

నా వయస్సు 60 సంవత్సరాలు, నేను ఆహారం తీసుకున్న తరువాత కడుపు ఉబ్బరంగా ఉంటూ చాలా ఇబ్బందిగా ఉంది, దయచేసి అది తగ్గే మార్గం చెప్పండి.

డా॥ తిరునావక్కరసు, సర్జికల్ గాస్ట్రోఎంట్రాలజి

జవాబు: ఆహారం తీసుకున్న తరువాత మీకు కడుపులో ఉబ్బరంగాను, నొప్పిగాను ఉంటే ముందుగా ఎండోస్కోపి పరీక్ష చేయించుకోవాలి ఇది చాలా చిన్న పరీక్ష, కొన్ని నిమిషాలలోనే అయిపోతుంది, ఆ పరీక్షలో అది అల్సర్ వలన లేక ప్రేగులు అడ్డంగా ఉండుట వలన లేక గడ్డలాంటిది ఏమైనా ఉందో తెలుస్తుంది, తద్వారా అల్సర్ అయితే మందుల ద్వారాను, లేదా గడ్డ వంటిది ఏమైనా ఉంటే చిన్నపాటి ఆపరేషన్ ద్వారాను నయం అవుతుంది దీనికి మీరు భయపడాల్సిన అవసరంలేదు.


- సుబ్బారావు, కోవూరు

నా వయస్సు 54 ఏళ్ళు. ఉదయం లేవగానే తలనొప్పిగా ఉంటుంది, పగలు నిద్ర ఎక్కువగా వస్తుంది, నేను వృత్తిరీత్యా డ్రైవర్‌ని. అందువలన నాకు భయంగా ఉంది. తగిన సలహా ఇవ్వండి.

డా॥ జి.డి విజ్ఞాన్ కుమార్, పల్మనాలజిస్ట్, స్లీప్ స్పెషలిస్ట్.

జవాబు: వ్యాధి లక్షణాలను చూస్తే అబ్‌స్ట్రక్టర్ స్లీప్ అప్నియా అనే వ్యాధి లాగా ఉంది, దీనిని పాలిసోమ్నోగ్రఫి అనే పరీక్షతో నిర్ధారిస్తారు, వ్యాధి నిర్ధారణ తర్వాత చికిత్సతో పూర్తిగా తగ్గుతుంది.

## ప్రశ్నకు సమాధానం



### డయాబెటిస్‌కు వేపాకు మందా?

-టి. రామచంద్రమూర్తి, ఆత్మకూరు.

నా వయసు 49. ఇటీవలే నాకు డయాబెటిస్ ఉన్నట్లు బయటపడింది. రోజు గుప్పెడన్ని వేపాకులు తింటే డయాబెటిస్ తగ్గుతుందని నాకు ఒక మిత్రుడు సలహా చెప్పారు. అలా తినడం ఆరోగ్యానికి మంచిదేనా?

-డాక్టరు పి. అమరేష్ రెడ్డి, ఎండోక్రైనాలజిస్ట్

ముందుగా మీరు తెలుసుకోవాల్సింది ఏమిటంటే.. డయాబెటిస్‌కు వేప అన్నది ఒక మందులా పనిచేయదు. మీరు నిపుణులైన డాక్టర్లతో నిత్యం ఫాలో అప్‌లో ఉంటూ, డాక్టర్లు సూచించిన మందులు క్రమం తప్పకుండా వాడుతూ, డాక్టర్‌గారు మీ ఫిట్‌నెస్‌ను చూసి నిర్ణయించిన వ్యాయామాలు చేస్తూ డయాబెటిస్‌ను నియంత్రణలో ఉంచుకోవడం అవసరం.

# మోకాళ్ల నొప్పులతో సైక్లింగా?

-సుభాష్, కావలి

నా వయసు 48. నాకు మోకాళ్ల నొప్పులు ఎక్కువగా ఉన్నాయి. కొందరు సైక్లింగ్ చేయమని సలహా ఇస్తున్నారు. అప్పటికే నాకు మోకాళ్లనొప్పులు ఉన్నాయి కదా. మళ్లీ సైక్లింగ్ అంటే మోకాలి చిప్పలు మరింతగా అరిగి దెబ్బ తింటాయనిపిస్తోంది. ఈ విషయంలో నాకు తగిన సలహా ఇవ్వండి.

డాక్టరు కృష్ణమూర్తి, హెచ్ఓడి, ఆర్థోపెడిక్స్

సైక్లింగ్ ఎక్సర్‌సైజ్ వల్ల లేదా సైకిల్ తొక్కడం వల్ల మోకాళ్లు మరింత దెబ్బతింటాయని మీలాగే చాలా మందిలో ఒక అపోహ ఉంది. నిజానికి మోకాళ్ల నొప్పుల నివారణకు సైక్లింగ్ చాలా మంచిది. మామూలుగా నడిచే సైకిల్ తొక్కినా, లేక ఒకేచోట స్థిరంగా ఉండే ఎక్సర్‌సైజ్ సైకిల్ తొక్కినా మీ బరువు మీ శరీరంపై పడదు. కాబట్టి మోకాళ్లపై శరీరం బరువు చాలావరకు తగ్గిపోతుంది. సైక్లింగ్‌లో పెడల్ తొక్కడం వల్ల మోకాళ్లు బాగా కదిలి మంచి ఎక్సర్‌సైజ్ అవుతుంది.

- ప్రదీప్, కావలి


కిడ్నీ వ్యాధితో బాధపడే అందరికి కాళ్ళువాపు, ముఖం వాపు, మూత్రం తక్కువగా రావడం ఉంటుందా

డా॥ కె.ప్రవీణ్ కుమార్, సీనియర్ నెఫ్రాలజిస్ట్

జవాబు: సగానికి పైగా కిడ్నీ వ్యాధులలో పై లక్షణాలేమీ ఉండవు, సాధారణ పరీక్షలు చేయించుకునే సమయంలో కొంతమంది ఎటువంటి లక్షణాలు లేకుండానే కిడ్నీ వ్యాధి బయటపడుతుంది. కొన్ని దీర్ఘకాలిక కిడ్నీ వ్యాధులలో రాత్రిపూట మూత్రం ఎక్కువ రావడం, బి.పి సాధారణంగా ఉండటం, కాళ్లవాపు లేకుండా ఉండటం, రక్తహీనత, మొదలగు లక్షణాలే ఉంటాయి.

- ప్రమీల, మూలాపేట, నెల్లూరు

కిడ్నీ వ్యాధులు వంశపారంపర్యంగా వస్తాయా.



డా॥ కె.ప్రవీణ్ కుమార్, సీనియర్ నెఫ్రాలజిస్ట్

జవాబు: అవును, కొన్ని కిడ్నీ వ్యాధులు మన పూర్వీకుల నుండి వంశపారంపర్యంగా సంక్రమించే అవకాశం ఉంది. వీటిలో ముఖ్యంగా Polycistic Kidney Dieses, Hereditary Nephrities, Alport Syndrome మొదలుగునవి వంశపారంపర్యంగా సంక్రమిస్తాయి.

- పెంచలయ్య, రాపూరు

నా వయస్సు 60 సంవత్సరాలు, నేను ఆహారం తీసుకున్న తరువాత కడుపు ఉబ్బరంగా ఉంటూ చాలా ఇబ్బందిగా ఉంది. దయచేసి అది తగ్గే మార్గం చెప్పండి.

డా॥ తిరునావక్కరసు, సర్జికల్ గాస్ట్రోఎంట్రాలజి

జవాబు: ఆహారం తీసుకున్న తరువాత మీకు కడుపులో ఉబ్బరంగాను, నొప్పిగాను ఉంటే ముందుగా ఎండోస్కోపి పరీక్ష చేయించుకోవాలి ఇది చాలా చిన్న పరీక్ష, కొన్ని నిమిషాలలోనే అయిపోతుంది, ఆ పరీక్షలో అది అల్సర్ వలన లేక ప్రేగులు అడ్డంగా ఉండుట వలన లేక గడ్డలాంటిది ఏమైనా ఉందో తెలుస్తుంది, తద్వారా అల్సర్ అయితే మందుల ద్వారాను, లేదా గడ్డ వంటిది ఏమైనా ఉంటే చిన్నపాటి ఆపరేషన్ ద్వారాను నయం అవుతుంది దీనికి మీరు భయపడాల్సిన అవసరంలేదు.

- సుబ్బారావు, కోవూరు

నా వయస్సు 54 ఏళ్ళు. ఉదయం లేవగానే తలనొప్పిగా ఉంటుంది, పగలు నిద్ర ఎక్కువగా వస్తుంది, నేను వృత్తిరీత్యా డ్రైవర్‌ని. అందువలన నాకు భయంగా ఉంది. తగిన సలహా ఇవ్వండి.

డా॥ జి.డి విజ్ఞాన్ కుమార్, పల్మనాలజిస్ట్, స్లీప్ స్పెషలిస్ట్.

జవాబు: వ్యాధి లక్షణాలను చూస్తే అబ్‌స్ట్రక్టర్ స్లీప్ అప్నియా అనే వ్యాధి లాగా ఉంది, దీనిని పాలిసోమ్‌నోగ్రఫి అనే పరీక్షతో నిర్ధారిస్తారు, వ్యాధి నిర్ధారణ తర్వాత చికిత్సతో పూర్తిగా తగ్గుతుంది.

## ప్రశ్నకు సమాధానం



### డయాబెటిస్‌కు వేపాకు మందా?

-టి. రామచంద్రమూర్తి, ఆత్మకూరు.

నా వయసు 49. ఇటీవలే నాకు డయాబెటిస్ ఉన్నట్లు బయటపడింది. రోజు గుప్పెడన్ని వేపాకులు తింటే డయాబెటిస్ తగ్గుతుందని నాకు ఒక మిత్రుడు సలహా చెప్పారు. అలా తినడం ఆరోగ్యానికి మంచిదేనా?

-డాక్టరు పి. అమరేష్ రెడ్డి, ఎండోక్రైనాలజిస్ట్

ముందుగా మీరు తెలుసుకోవాల్సింది ఏమిటంటే.. డయాబెటిస్‌కు వేప అన్నది ఒక మందులా పనిచేయదు. మీరు నిపుణులైన డాక్టర్లతో నిత్యం ఫాలో అప్‌లో ఉంటూ, డాక్టర్లు సూచించిన మందులు క్రమం తప్పకుండా వాడుతూ, డాక్టర్‌గారు మీ ఫిట్‌నెస్‌ను చూసి నిర్ణయించిన వ్యాయామాలు చేస్తూ డయాబెటిస్‌ను నియంత్రణలో ఉంచుకోవడం అవసరం.


## శ్వాసకోశాల ఇన్‌ఫెక్షన్

# న్యూమోనియా

డాక్టర్ విజ్ఞాన్‌కుమార్, పల్మనాలజిస్ట్

ఎవరికైనా దగ్గు, కఫం వస్తుంటే నెమ్ము చేసిందని అంటాం. వైద్య పరిభాషలో దీనిని న్యుమోనియా అంటారు. న్యుమోనియా శ్వాసకోశాలకు వచ్చే ఇన్‌ఫెక్షన్. ఇది శ్వాసకోశ సంబంధిత వ్యాధి. కొన్ని సందర్భాలలో శరీరమంతా వ్యాపించవచ్చు.

**కారణాలు:** వైరస్, బ్యాక్టీరియా, ఫంగస్, ప్రోటోజోవాల వలన కలుగుతుంది. మనం శ్వాస తీసుకుంటున్నప్పు డు గాలితో పాటుగా ఈ సూక్ష్మ జీవులు మన శరీరా ల్లోకి చేరుతాయి. అయితే శరీరంలోని వ్యాధి నిరోధక శక్తిని ఇచ్చే యాంటిబాడీస్, తెల్ల రక్తకణాలు వీటిని నిర్వీర్యం చేసి శరీరానికి రక్షణ కలిగిస్తుంటాయి. కాగా



శరీరంలోకి ప్రవేశించే సూక్ష్మజీవుల సంఖ్య ఎక్కువగా ఉన్నా, శరీరంలోని వ్యాధి నిరోధక శక్తి వాటిని ఎదు ర్కోలేక పోవచ్చు. రెండేళ్ల లోపు చిన్న పిల్లల్లో, 60 ఏళ్లు దాటిన వృ ద్ధుల్లో న్యుమోనియా రావడానికి పైన పేర్కొన్న అంశాలే కారణమవుతా యి. న్యుమోనియా సోకిన తరువాత ఒకటి రెండు వారాలు బాధిస్తుంది. న్యుమోనియాను కలిగించే కారణాలను బట్టి దీనిని వైరల్ న్యుమోనియా, బాక్టీరియల్ న్యుమోనియా, ఫంగల్ న్యుమోనియా అని వ్యవహరిస్తారు. వీటిలో సాధారణంగా కనిపించేది ప్రమాదకరమైనది బాక్టీరియల్ న్యుమోనియా.

### వ్యాధి నిర్ధారణ:

రక్త పరీక్షలో తెల్ల రక్తకణాల సంఖ్య, ఇఎస్ఆర్ వంటివాటి వలన వ్యాధి ఉన్నదీ లేనిదీ తెలుసుకోవచ్చు. అలాగే వ్యాధి తీవ్రతను కూడా తెలుసుకోవచ్చు. వ్యాధి తీవ్రంగా ఉంటే, ఇంజెక్షన్ల

## తెలుసుకుందాం

రూపంలో యాంటిబయాటిక్స్‌ను ఇవ్వవలసి ఉంటుంది. కనీసం 7-10 రోజుల పాటు మందులను వ్యాధిని నియంత్రించాల్సి ఉంటుంది. ఈ సమయంలో ఫ్లూయిడ్స్, ఆక్సిజన్ కూడా అవసరమవుతాయి.
సరైన సమయంలో వైద్య సహాయం అందకపోతే,

**లక్షణాలు :** చలితో కూడిన జ్వరం, దగ్గు, కఫం, ఛాతిలో నొప్పి సాధారణంగా ఉంటాయి. కొందరిలో దగ్గుతోపాటు రక్తం పడవచ్చు.
కొంతమందిలో కఫం చిక్కగా, కొందరిలో పలుచగా పడవచ్చు.
తీవ్రంగా ఉన్నప్పుడు రక్తం ద్వారా ఇతర అవయవాలకు పాకే అవకాశం ఉంది. దీనిని బాక్టీరీమియా, సెప్టిసీమియా అంటారు. వీటి వలన గుండె, ఊపిరితిత్తులు, మూత్రపిండాలు, కాలేయం, మెదడు తదితర అవయవాల్లోకి ఇన్‌ఫెక్షన్ పాకే అవకాశం ఉంది.

పలు దుష్ప్రభావాలు చోటు చేసుకుంటాయి. శ్వాసకోశాల్లోని న్యుమోనియా చీముగా మారడం, ఛాతీలో చీము చేరడం, మెదడు తదితర అవయవాల్లోకి చేరడం జరుగవచ్చు.


శ్వాసకోశాల ఇన్‌ఫెక్షన్

# న్యూమోనియా

డాక్టర్ విజ్ఞాన్‌కుమార్, పల్మనాలజిస్ట్

ఎవరికైనా దగ్గు, కఫం వస్తుంటే నెమ్ము చేసిందని అంటాం. వైద్య పరిభాషలో దీనిని న్యుమోనియా అంటారు. న్యుమోనియా శ్వాసకోశాలకు వచ్చే ఇన్‌ఫెక్షన్. ఇది శ్వాసకోశ సంబంధిత వ్యాధి. కొన్ని సందర్భాలలో శరీరమంతా వ్యాపించవచ్చు.

**కారణాలు:** వైరస్, బ్యాక్టీరియా, ఫంగస్, ప్రోటోజోవాల వలన కలుగుతుంది. మనం శ్వాస తీసుకుంటున్నప్పుడు గాలితో పాటుగా ఈ సూక్ష్మ జీవులు మన శరీరాల్లోకి చేరుతాయి. అయితే శరీరంలోని వ్యాధి నిరోధక శక్తిని ఇచ్చే యాంటిబాడీస్, తెల్ల రక్తకణాలు వీటిని నిర్వీర్యం చేసి శరీరానికి రక్షణ కలిగిస్తుంటాయి. కాగా



శరీరంలోకి ప్రవేశించే సూక్ష్మజీవుల సంఖ్య ఎక్కువగా ఉన్నా, శరీరంలోని వ్యాధి నిరోధక శక్తి వాటిని ఎదుర్కోలేక పోవచ్చు. రెండేళ్ల లోపు చిన్న పిల్లల్లో, 60 ఏళ్లు దాటిన వృద్ధుల్లో న్యుమోనియా రావడానికి పైన పేర్కొన్న అంశాలే కారణమవుతాయి. న్యుమోనియా సోకిన తరువాత ఒకటి రెండు వారాలు బాధిస్తుంది. న్యుమోనియాను కలిగించే కారణాలను బట్టి దీనిని వైరల్ న్యుమోనియా, బాక్టీరియల్ న్యుమోనియా, ఫంగల్ న్యుమోనియా అని వ్యవహరిస్తారు. వీటిలో సాధారణంగా కనిపించేది ప్రమాదకరమైనది బాక్టీరియల్ న్యుమోనియా.

**వ్యాధి నిర్ధారణ:**

రక్త పరీక్షలో తెల్ల రక్తకణాల సంఖ్య, ఇఎస్ఆర్ వంటివాటి వలన వ్యాధి ఉన్నదీ లేనిదీ తెలుసుకోవచ్చు. అలాగే వ్యాధి తీవ్రతను కూడా తెలుసుకోవచ్చు. వ్యాధి తీవ్రంగా ఉంటే, ఇంజెక్షన్ల రూపంలో యాంటిబయాటిక్స్‌ను ఇవ్వవలసి ఉంటుంది. కనీసం 7-10 రోజుల పాటు మందులను వ్యాధిని నియంత్రించాల్సి ఉంటుంది. ఈ సమయంలో ఫ్లూయిడ్స్, ఆక్సిజన్ కూడా అవసరమవుతాయి.

## తెలుసుకుందాం

సరైన సమయంలో వైద్య సహాయం అందకపోతే, పలు దుష్ప్రభావాలు చోటు చేసుకుంటాయి. శ్వాసకోశాల్లోని న్యుమోనియా చీముగా మారడం, ఛాతీలో చీము చేరడం, మెదడు తదితర అవయవాల్లోకి చేరడం జరుగవచ్చు.

**లక్షణాలు :** చలితో కూడిన జ్వరం, దగ్గు, కఫం, ఛాతిలో నొప్పి సాధారణంగా ఉంటాయి. కొందరిలో దగ్గుతోపాటు రక్తం పడవచ్చు.
కొంతమందిలో కఫం చిక్కగా, కొందరిలో పలుచగా పడవచ్చు.
తీవ్రంగా ఉన్నప్పుడు రక్తం ద్వారా ఇతర అవయవాలకు పాకే అవకాశం ఉంది. దీనిని బాక్టీరీమియా, సెప్టిసీమియా అంటారు. వీటి వలన గుండె, ఊపిరితిత్తులు, మూత్రపిండాలు, కాలేయం, మెదడు తదితర అవయవాల్లోకి ఇన్‌ఫెక్షన్ పాకే అవకాశం ఉంది.

# నారాయణ వైద్యశాలలోని విభాగాలు



పడకలు : 1,280
ప్రత్యేక విభాగాలు : 22
ఇంటెన్సివ్ కేర్ పడకలు : 200
ఆపరేషన్ థియేటర్లు : 23
బ్లడ్ బ్యాంకు, 24 గంటల ఎమర్జెన్సీ,
ఐసీయూ ఆన్ వీల్స్ అంబులెన్స్, స్పెషల్, డీలక్స్ రూములు
దేశంలోనే ప్రఖ్యాతి గాంచిన క్యాష్‌లెస్ ఇన్సూరెన్స్ సదుపాయాలు

నారాయణ వైద్యశాలలో ఏ వ్యాధికైనా చికిత్స చేసేందుకు ఒక విభాగం ఉంది. ఇక్కడ నిపుణులైన వైద్యులు ఉన్నారు. ఆయా విభాగాల వివరాలివి.

## స్పెషాలిటీలు

1) సాధారణ వ్యాధులు 2) శస్త్ర చికిత్సలు 3) కీళ్లు, ఎముకల చికిత్స 4) అత్యవసర చికిత్స 5) కాన్పులు మరియు గర్భకోశ వ్యాధులు 6) చిన్నపిల్లల వ్యాధులు 7) కంటి వ్యాధులు 8) శ్వాసకోశ వ్యాధులు 9) చెవి, ముక్కు, గొంతు వ్యాధులు 10) చర్మ వ్యాధులు 11) మానసిక వ్యాధులు 12) దంత వ్యాధులు

## సంప్రదించవలసిన అధికారులు

| | |
|---|---|
| డాక్టర్ జి.సుబ్రహ్మణ్యం, (డైరెక్టర్), | 9491042922 |
| డాక్టర్ ఎస్. విజయ్‌కుమార్ (కో-ఆర్డినేటర్), | 9848549324 |
| డాక్టర్ పి. నరసింహారెడ్డి, (మెడికల్ సూపరింటెండెంట్), | 9440291048 |
| డాక్టర్ కె.ఎస్.వి.కె. సుబ్బారావు, (హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్), | 9491793547 |
| డాక్టర్ డి. రామ్మోహన్, (అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్), | 9490795836 |
| డాక్టర్ ఎస్. సతీష్ (అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్), | 9490166094 |
| సిహెచ్ భాస్కర్‌రెడ్డి (ఎ.జి.ఎం), | 9490166200 |

## సూపర్ స్పెషాలిటీలు

1) గుండె సంబంధిత వ్యాధులు 2) గుండె శస్త్రచికిత్సలు 3) మెదడు నరాల చికిత్సలు 4) మెదడు, వెన్నుముక శస్త్రచికిత్సలు 5) కిడ్నీ వ్యాధులు, 6) మూత్రనాళాలు, మూత్రకోశ శస్త్రచికి త్స 7) ఎండోక్రైనాలజి 8) ఉదరకోశ వ్యాధులు 9) ఉదరకోశ శస్త్రచికిత్సలు 10) ప్లాస్టిక్ సర్జరి

# వైద్య ఆచార్య

## కె. కృష్ణమూర్తి, ప్రొఫెసర్, హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్, మానసిక చికిత్స విభాగం, నారాయణ వైద్య కళాశాల, నెల్లూరు.



స్వస్థలం : విజయనగరం.
ఎంబీబీఎస్ : ఆంధ్రా కళాశాల, విశాఖ.
డీ.పీ.ఎం : (1971-73) నిమ్హాన్స్, బెంగుళూరు.
ఎం.డి (సైకియాట్రి) : (1973-75) వరకు ప్రత్యేక వైద్యులు, నిమ్హాన్స్, బెంగుళూరు
రైల్వేలో (1975-79): సైకియాట్రీలో
కేఎంసీ వరంగల్ :(1979-81) అసిస్టెంట్ ప్రొఫెసర్
కేరళలో :1981-2001 అసిస్టెంట్ ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, ప్రొఫెసర్ హెచ్‌వోడి
మంగుళూరు : (2001-12) ఫాదర్ ముల్లర్ మెడికల్ కళాశాలలో ప్రొఫెసర్, హెచ్‌వోడి.
అనుభవం : దేశంలోని వైద్య యూనివర్శిటీలకు పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్, గైడ్, ప్రశ్నపత్రాల రచయిత, మూల్యాంకనం, తనిఖీ అధికారి
గుర్తింపు : రాజీవ్‌గాంధీ యూనివర్శిటీ హెల్త్ సైన్సెస్, పీహెచ్‌డీ గైడ్
ప్రత్యేకత :వైద్యుడిగా, సంస్థల నిర్వాహకుడిగా అపార అనుభవం. 1992-93 (ఐపిఎస్ సౌత్‌జోన్ అధ్యక్షులు)
అవార్డులు : ఇండియన్ సైకియాట్రి సొసైటీ నుంచి
మానసిక విశ్లేషణ :30కి పైగా దేశీయ పత్రికల్లో విశ్లేషణాత్మక వ్యాసాలు.
పనిచేసినవి : పలు సామాజిక, విద్యాపరమైన సంస్థలు
పాల్గొన్నవి : కార్డొబా, అర్జెంటినాలో జరిగిన అల్జీమీర్, డబ్ల్యూన్షియా అంతర్జాతీయ సదస్సులో
డబ్ల్యుహెచ్‌వోలో : వ్యసన విపరీతాలపై జరిగిన సదస్సుల్లో ప్రాతినిధ్యం.
ఆసక్తికర అంశాలు : వ్యసన విపరీతాలు, సామాజిక, మానసిక విశ్లేషణ.

# నారాయణ వైద్యశాలలోని విభాగాలు



పడకలు : 1,280 | ప్రత్యేక విభాగాలు : 22

ఇంటెన్సివ్ కేర్ పడకలు : 200 | ఆపరేషన్ థియేటర్లు : 23

బ్లడ్ బ్యాంకు, 24 గంటల ఎమర్జెన్సీ,
ఐసీయూ ఆన్ వీల్స్ అంబులెన్స్, స్పెషల్, డీలక్స్ రూములు
దేశంలోనే ప్రఖ్యాతి గాంచిన క్యాష్‌లెస్ ఇన్సూరెన్స్ సదుపాయాలు

నారాయణ వైద్యశాలలో ఏ వ్యాధికైనా చికిత్స చేసేందుకు ఒక విభాగం ఉంది. ఇక్కడ నిపుణులైన వైద్యులు ఉన్నారు. ఆయా విభాగాల వివరాలివి.

## స్పెషాలిటీలు

1) సాధారణ వ్యాధులు 2) శస్త్ర చికిత్సలు 3) కీళ్లు, ఎముకల చికిత్స 4) అత్యవసర చికిత్స 5) కాన్పులు మరియు గర్భకోశ వ్యాధులు 6) చిన్నపిల్లల వ్యాధులు 7) కంటి వ్యాధులు 8) శ్వాసకోశ వ్యాధులు 9) చెవి, ముక్కు, గొంతు వ్యాధులు 10) చర్మ వ్యాధులు 11) మానసిక వ్యాధులు 12) దంత వ్యాధులు

## సంప్రదించవలసిన అధికారులు

| | |
|---|---|
| డాక్టర్ జి.సుబ్రహ్మణ్యం, (డైరెక్టర్), | 9491042922 |
| డాక్టర్ ఎస్. విజయ్‌కుమార్ (కో-ఆర్డినేటర్), | 9848549324 |
| డాక్టర్ పి. నరసింహారెడ్డి, (మెడికల్ సూపరింటెండెంట్), | 9440291048 |
| డాక్టర్ కె.ఎస్.వి.కె. సుబ్బారావు, (హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్), | 9491793547 |
| డాక్టర్ డి. రామ్మోహన్, (అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్), | 9490795836 |
| డాక్టర్ ఎస్. సతీష్ (అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్), | 9490166094 |
| సిహెచ్ భాస్కర్‌రెడ్డి (ఎ.జి.ఎం), | 9490166200 |

## సూపర్ స్పెషాలిటీలు

1) గుండె సంబంధిత వ్యాధులు 2) గుండె శస్త్రచికిత్సలు 3) మెదడు నరాల చికిత్సలు 4) మెదడు, వెన్నుముక శస్త్రచికిత్సలు 5) కిడ్నీ వ్యాధులు, 6) మూత్రనాళాలు, మూత్రకోశ శస్త్రచి త్స 7) ఎండో క్రైనాలజి 8) ఉదరకోశ వ్యాధులు 9) ఉదరకోశ శస్త్రచికిత్సలు 10) ప్లాస్టిక్ సర్జరి

# వైద్య ఆచార్య

## కె. కృష్ణమూర్తి, ప్రొఫెసర్, హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్, మానసిక చికిత్స విభాగం, నారాయణ వైద్య కళాశాల, నెల్లూరు.



స్వస్థలం : విజయనగరం.

ఎంబీబీఎస్ : ఆంధ్రా కళాశాల, విశాఖ.

డీ.పీ.ఎం : (1971-73) నిమ్హాన్స్, బెంగుళూరు.

ఎం.డి (సైకియాట్రి) : (1973-75) వరకు ప్రత్యేక వైద్యులు, నిమ్హాన్స్, బెంగుళూరు

రైల్వేలో (1975-79): సైకియాట్రీలో

కేఎంసీ వరంగల్ :(1979-81) అసిస్టెంట్ ప్రొఫెసర్

కేరళలో :1981-2001 అసిస్టెంట్ ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, ప్రొఫెసర్ హెచ్‌వోడి

మంగుళూరు : (2001-12) ఫాదర్ ముల్లర్ మెడికల్ కళాశాలలో ప్రొఫెసర్, హెచ్‌వోడి.

అనుభవం : దేశంలోని వైద్య యూనివర్శిటీలకు పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్, గైడ్, ప్రశ్నపత్రాల రచయిత, మూల్యాంకనం, తనిఖీ అధికారి

గుర్తింపు : రాజీవ్‌గాంధీ యూనివర్శిటీ హెల్త్ సైన్సెస్, పీహెచ్‌డీ గైడ్

ప్రత్యేకత :వైద్యుడిగా, సంస్థల నిర్వాహకుడిగా అపార అనుభవం. 1992-93 (ఐపిఎస్ సౌత్‌జోన్ అధ్యక్షులు)

అవార్డులు : ఇండియన్ సైకియాట్రి సొసైటీ నుంచి

మానసిక విశ్లేషణ :30కి పైగా దేశీయ పత్రికల్లో విశ్లేషణాత్మక వ్యాసాలు.

పనిచేసినవి : పలు సామాజిక, విద్యాపరమైన సంస్థలు

పాల్గొన్నవి : కార్డొబా, అర్జెంటినాలో జరిగిన అల్జీమీర్, డబ్లిన్, ఐర్లాండ్ అంతర్జాతీయ సదస్సులో

డబ్ల్యుహెచ్‌వోలో : వ్యసన విపరీతాలపై జరిగిన సదస్సుల్లో ప్రాతినిధ్యం.

ఆసక్తికర అంశాలు : వ్యసన విపరీతాలు, సామాజిక, మానసిక విశ్లేషణ.

# కొత్త బలగం

**నారాయణ వైద్యశాల వైద్య సేవలకు ప్రఖ్యాతి గాంచింది. నెల్లూరు, పొరుగునున్న మూడు జిల్లాలకు సేవలను అందిస్తోంది. ఎందరో ప్రఖ్యాత వైద్యులు ఇక్కడ సేవలను అందిస్తున్నారు. నదులన్నీ మహాసముద్రంలో కలిసినట్లుగా విభిన్న ప్రాంతాల్లో పేరుగాంచిన వైద్యులంతా ఇక్కడ సేవలు అందించేందుకు ముందుకు వస్తున్నారు. వారి రాకతో రోగులకు మరిన్ని సేవలు లభించే అవకాశం ఏర్పడింది. అలా కొత్తగా వచ్చి చేరిన వైద్య ప్రముఖుల వివరాలను దిగువనిస్తున్నాం.**

డాక్టర్ కె.ఆర్.తంకప్పన్ :ప్రొఫెసర్ (మెడికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజీ)



ఎం.బి.బి.ఎస్. గవర్నమెంట్ మెడికల్ కాలేజీ, తిరువనంతపురం, ఎం.డి. గవర్నమెంట్ మెడికల్ కాలేజీ, తిరువనంతపురం, డి.ఎం. గవర్నమెంట్ మెడికల్ కాలేజీ, తిరువనంతపురం.

అనుభవం :పదహారేళ్లు

డాక్టర్ ఎన్.ఎస్.సంపత్‌కుమార్ :అసిస్టెంట్ ప్రొఫెసర్ (న్యూరాలజీ)



ఎం.బి.బి.ఎస్. కర్నూలు మెడికల్ కాలేజీ కర్నూలు. ఎం.డి. మద్రాస్ మెడికల్ కాలేజీ మద్రాస్. డి.ఎం. స్విమ్స్, తిరుపతి

అనుభవం : రెండేళ్లు

డాక్టర్ ఎం.జి.శ్రీనివాస్ : అసోసియేట్ ప్రొఫెసర్ (మెడికల్ గ్యాస్ట్రో)



ఎం.బి.బి.ఎస్. కెంపె గౌడ ఐ.ఎం.ఎస్. బెంగళూరు, ఎం.డి. బెంగళూరు మెడికల్ కాలేజీ, బెంగళూరు. డిఎం, లోకమన్య తిలక్ మెడికల్ కాలేజీ, నాసిక్

అనుభవం : నాలుగేళ్లు

డాక్టర్ హరీషా : అసిస్టెంట్ ప్రొఫెసర్ (న్యూరో సర్జరీ) ఎంబీబీఎస్ (జెఎస్ఎస్ మెడికల్ కాలేజీ(మైసూరు), ఎంసీహెచ్ (న్యూరాలజీ)నిమ్హాన్స్ (బెంగళూరు), అసిస్టెంట్ ప్రొఫెసర్ (నిమ్హాన్స్)మూడేళ్లు విక్రమ్ హాస్పిటల్ (ఒక ఏడాది)



అనుభవం : 4 నెలలు

డాక్టర్ జె.మోహన్‌రావు :అసిస్టెంట్ ప్రొఫెసర్ (జనరల్ మెడిసిన్)



ఎం.బి.బి.ఎస్. నారాయణ మెడికల్ కాలేజీ, నెల్లూరు. ఎం.డి. కస్తూర్బా మెడికల్ కాలేజీ. మణిపాల్

అనుభవం : రెండు నెలలు

డాక్టర్ టి.జీవరత్నం :అసిస్టెంట్ ప్రొఫెసర్ (ఆప్తమాలజీ)



ఎం.బి.బిఎస్. ఎస్‌వి మెడికల్ కాలేజీ తిరుపతి, ఎం.ఎస్. క్రిస్టియన్ మెడికల్‌కాలేజీ, వెల్లూరు.

అనుభవం : రెండేళ్ల పది నెలలు.

డాక్టర్ ఎస్.బి.అమర్‌నాథ్ : అసిస్టెంట్ ప్రొఫెసర్, ( ఇ.ఎన్.టి.)



ఎం.బి.బిఎస్. నారాయణ మెడికల్ కాలేజీ, నెల్లూరు. ఎంఎస్. ఎస్‌వి మెడికల్ కాలేజీ, తిరుపతి.

అనుభవం :పది నెలలు

డాక్టర్ ఎ.భార్గవి :అసిస్టెంట్ ప్రొఫెసర్ (డి.వి.ఎల్)



ఎం.బి.బి.ఎస్. ఎస్ఆర్ఎంసి, చెన్నై, ఎం.డి. నారాయణ మెడికల్ కాలేజీ, నెల్లూరు.

అనుభవం :ఒక నెల

డాక్టర్ ఎన్.సునీల్‌కుమార్ :సీనియర్ రెసిడెంట్ (పల్మనాలజి)



ఎం.బి.బిఎస్. కర్నూలు మెడికల్ కాలేజీ, కర్నూలు, డిప్లమా, నారాయణ మెడికల్ కాలేజీ, నెల్లూరు, డి.ఎన్.బి. మెడిసిటి హాస్పిటల్, హైదరాబాద్

అనుభవం : రెండేళ్ల ఒక నెల

డాక్టర్ మధు సి.సుబేధర్ :సీనియర్ రెసిడెంట్ (పీడియాట్రిక్స్)



ఎం.బి.బి.ఎస్. ఎంఆర్ మెడికల్ కాలేజీ, గుల్బర్గా, ఎం.బి. ఎం.ఆర్ మెడికల్ కాలేజీ, గుల్బర్గా.

అనుభవం : ఒక నెల

డాక్టర్ డి.కిరణ్మయి :సీనియర్ రెసిడెంట్ (రేడియాలజి)



ఎం.బి.బి.ఎస్. జెజెఎంసి, కర్ణాటక ఎం.డి. శ్రీదేవరాజ్ ఉర్స్ మెడికల్ కాలేజీ, కర్ణాటక.

అనుభవం : రెండు నెలలు

డాక్టర్ బి.రామకృష్ణ : సీనియర్ రెసిడెంట్ (జనరల్ సర్జరి)



ఎం.బి.బి.ఎస్. కర్నూలు మెడికల్ కాలేజీ, కర్నూలు. డి.ఎన్.బి. పుష్పగిరి మెడికల్ కాలేజీ, కేరళ.

అనుభవం : 9 నెలలు

## గూని పోగొట్టారు... జీవితాన్ని కాపాడారు

స్పందన

అల్లూరు మండలం నార్తు మోపూరు గ్రామానికి చెందిన శిరీష అనే బాలికకు నారాయణ ఆస్పత్రికి చెందిన వైద్యబృందం వంగిపోయిన వెన్నెముకను శస్త్రచికిత్స ద్వారా నిటారుగా చేశారు. ఆ బాలిక తల్లిదండ్రులు రమణయ్య, మాధవి దంపతులు వ్యవసాయకూలీలు. ఈ శస్త్రచికిత్స తర్వాత వారు మాట్లాడుతూ ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేశారు. తమ కుమార్తెకు మూడేళ్ల నుంచి వెన్నెముక వంగిపోయి ఉండేది. అందువల్ల గూని వచ్చినట్లు ఉండేది. శ్వాస ఆడేదికాదు. గుండెనొప్పి వచ్చేది. ఎందరో డాక్టర్లకు చూపించాం. వాళ్లు హైదరాబాదు, చెన్నై వెళ్లమంటూ సలహాలిచ్చారు. మాలాంటి పేదవాళ్లం ఎక్కడికి వెళ్లగలం. ఎలాగో నారాయణ ఆస్పత్రికి వచ్చాం. డాక్టర్లు పరీక్షలు చేసి ఆపరేషను చేశారు. ఒక్కపైసా తీసుకోలేదు.

ఇది నాలుగువేల మందిలో ఒక్కరికి వచ్చే రోగమంట. ఇది ఇప్పుడు చేయకుంటే ఇంకా నడుం వంగిపోయి వంటిపై నల్లమచ్చలు, చిన్నచిన్న గడ్డలు, కంటిలో గడ్డలు కూడా వచ్చే అవకాశముందని చెప్పారు. అలాగే గుండె ఊపిరితిత్తులపై ప్రభావం చూపే వ్యాధులు కూడా వస్తాయని చెప్పారు. వాటన్నిటి బాధ తప్పింది.

మా బిడ్డ భవిష్యత్తు బాగుపడింది. ఆరోగ్యశ్రీ, నారాయణ ఆస్పత్రి పుణ్యమా అని మాఅమ్మాయి రోజు పడే కష్టం తప్పింది. అంతకంటే ఏంకావాలి చెప్పండి అని వారు ఆనందాన్ని వ్యక్తంచేశారు.

# కొత్త బలగం

**నారాయణ వైద్యశాల వైద్య సేవలకు ప్రఖ్యాతి గాంచింది. నెల్లూరు, పొరుగునున్న మూడు జిల్లాలకు సేవలను అందిస్తోంది. ఎందరో ప్రఖ్యాత వైద్యులు ఇక్కడ సేవలను అందిస్తున్నారు. నదులన్నీ మహాసముద్రంలో కలిసినట్లుగా విభిన్న ప్రాంతాల్లో పేరుగాంచిన వైద్యులంతా ఇక్కడ సేవలు అందించేందుకు ముందుకు వస్తున్నారు. వారి రాకతో రోగులకు మరిన్ని సేవలు లభించే అవకాశం ఏర్పడింది. అలా కొత్తగా వచ్చి చేరిన వైద్య ప్రముఖుల వివరాలను దిగువనిస్తున్నాం.**

డాక్టర్ కె.ఆర్.తంకప్పన్ :ప్రొఫెసర్ (మెడికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజీ)



ఎం.బి.బి.ఎస్. గవర్నమెంట్ మెడికల్ కాలేజి, తిరువనంతపురం, ఎం.డి. గవర్నమెంట్ మెడికల్ కాలేజి, తిరువనంతపురం, డి.ఎం. గవర్నమెంట్ మెడికల్ కాలేజి, తిరువనంతపురం.

అనుభవం :పదహారేళ్లు

డాక్టర్ ఎన్.ఎస్.సంపత్‌కుమార్ :అసిస్టెంట్ ప్రొఫెసర్ (న్యూరాలజీ)



ఎం.బి.బి.ఎస్. కర్నూలు మెడికల్ కాలేజి కర్నూలు. ఎం.డి. మద్రాస్ మెడికల్ కాలేజి మద్రాస్. డి.ఎం. స్విమ్స్, తిరుపతి

అనుభవం : రెండేళ్లు

డాక్టర్ ఎం.జి.శ్రీనివాస్ : అసోసియేట్ ప్రొఫెసర్ (మెడికల్ గ్యాస్ట్రో)



ఎం.బి.బి.ఎస్. కెంపె గౌడ ఐ.ఎం.ఎస్. బెంగళూరు, ఎం.డి. బెంగళూరు మెడికల్ కాలేజి, బెంగళూరు. డిఎం, లోకమన్య తిలక్ మెడికల్ కాలేజి. నాసిక్

అనుభవం : నాలుగేళ్లు

డాక్టర్ హరీషా : అసిస్టెంట్ ప్రొఫెసర్ (న్యూరో సర్జరి) ఎంబీబీఎస్ (జెఎస్ మెడికల్ కాలేజి(మైసూరు), ఎంసీహెచ్ (న్యూరాలజీ)నిమ్హాన్స్ (బెంగళూరు). అసిస్టెంట్ ప్రొఫెసర్ (నిమ్హాన్స్)మూడేళ్లు విక్రమ్ హాస్పిటల్ (ఒక ఏడాది)



అనుభవం : 4 నెలలు

డాక్టర్ జె.మోహన్‌రావు :అసిస్టెంట్ ప్రొఫెసర్ (జనరల్ మెడిసిన్)



ఎం.బి.బి.ఎస్. నారాయణ మెడికల్ కాలేజి, నెల్లూరు. ఎం.డి, కస్తూర్బా మెడికల్ కాలేజి. మణిపాల్

అనుభవం : రెండు నెలలు

డాక్టర్ టి.జీవరత్నం :అసిస్టెంట్ ప్రొఫెసర్ (ఆప్తమాలజి)



ఎం.బి.బిఎస్. ఎస్‌వి మెడికల్ కాలేజి తిరుపతి, ఎం.ఎస్. క్రిస్టియన్ మెడికల్‌కాలేజి, వెల్లూరు.

అనుభవం : రెండేళ్ల పది నెలలు.

డాక్టర్ ఎస్.బి.అమర్‌నాథ్ : అసిస్టెంట్ ప్రొఫెసర్, ( ఇ.ఎన్.టి.)



ఎం.బి.బిఎస్. నారాయణ మెడికల్ కాలేజి, నెల్లూరు. ఎంఎస్. ఎస్‌వి మెడికల్ కాలేజి, తిరుపతి.

అనుభవం :పది నెలలు

డాక్టర్ ఎ.భార్గవి :అసిస్టెంట్ ప్రొఫెసర్ (డి.వి.ఎల్)



ఎం.బి.బి.ఎస్. ఎస్ఆర్ఎంసి, చెన్నై. ఎం.డి. నారాయణ మెడికల్ కాలేజి, నెల్లూరు.

అనుభవం :ఒక నెల

డాక్టర్ ఎన్.సునీల్‌కుమార్ :సీనియర్ రెసిడెంట్ (పల్మనాలజి)



ఎం.బి.బిఎస్. కర్నూలు మెడికల్ కాలేజి, కర్నూలు, డిప్లమా, నారాయణ మెడికల్ కాలేజి, నెల్లూరు, డి.ఎన్.బి, మెడిసిటి హాస్పిటల్, హైదరాబాద్

అనుభవం : రెండేళ్ల ఒక నెల

డాక్టర్ మధు సి.సుబేధర్ :సీనియర్ రెసిడెంట్ (పీడియాట్రిక్స్)



ఎం.బి.బి.ఎస్. ఎంఆర్ మెడికల్ కాలేజి, గుల్బర్గా, ఎం.బి, ఎం.ఆర్ మెడికల్ కాలేజి, గుల్బర్గా.

అనుభవం : ఒక నెల

డాక్టర్ డి.కిరణ్మయి :సీనియర్ రెసిడెంట్ (రేడియాలజి)



ఎం.బి.బి.ఎస్. జెజెఎంసి, కర్ణాటక ఎం.డి. శ్రీదేవరాజ్ ఉర్స్ మెడికల్ కాలేజి, కర్ణాటక.

అనుభవం : రెండు నెలలు

డాక్టర్ బి.రామకృష్ణ : సీనియర్ రెసిడెంట్ (జనరల్ సర్జరి)



ఎం.బి.బి.ఎస్. కర్నూలు మెడికల్ కాలేజి, కర్నూలు. డి.ఎన్.బి. పుష్పగిరి మెడికల్ కాలేజి, కేరళ.

అనుభవం : 9 నెలలు

## గూని పోగొట్టారు... జీవితాన్ని కాపాడారు

స్పందన


అల్లూరు మండలం నార్తు మోపూరు గ్రామానికి చెందిన శిరీష అనే బాలికకు నారాయణ ఆస్పత్రికి చెందిన వైద్యబృందం వంగిపోయిన వెన్నెముకను శస్త్రచికిత్స ద్వారా నిటారుగా చేశారు. ఆ బాలిక తల్లిదండ్రులు రమణయ్య, మాధవి దంపతులు వ్యవసాయకూలీలు. ఈ శస్త్రచికిత్స తర్వాత వారు మాట్లాడుతూ ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేశారు. తమ కుమార్తెకు మూడేళ్ల నుంచి వెన్నెముక వంగిపోయి ఉండేది. అందువల్ల గూని వచ్చినట్లు ఉండేది. శ్వాస ఆడేదికాదు. గుండెనొప్పి వచ్చేది. ఎందరో డాక్టర్లకు చూపించాం. వాళ్లు హైదరాబాదు, చెన్నై వెళ్లమంటూ సలహాలిచ్చారు. మాలాంటి పేదవాళ్లం ఎక్కడికి వెళ్లగలం. ఎలాగో నారాయణ ఆస్పత్రికి వచ్చాం. డాక్టర్లు పరీక్షలు చేసి ఆపరేషను చేశారు. ఒక్కపైసా తీసుకోలేదు.

ఇది నాలుగువేల మందిలో ఒక్కరికి వచ్చే రోగమంట. ఇది ఇప్పుడు చేయకుంటే ఇంకా నడుం వంగిపోయి వంటిపై నల్లమచ్చలు, చిన్నచిన్న గడ్డలు, కంటిలో గడ్డలు కూడా వచ్చే అవకాశముందని చెప్పారు. అలాగే గుండె ఊపిరితిత్తులపై ప్రభావం చూపే వ్యాధులు కూడా వస్తాయని చెప్పారు. వాటన్నిటి బాధ తప్పింది.

మా బిడ్డ భవిష్యత్తు బాగుపడింది. ఆరోగ్యశ్రీ, నారాయణ ఆస్పత్రి పుణ్యమా అని మాఅమ్మాయి రోజు పడే కష్టం తప్పింది. అంతకంటే ఏంకావాలి చెప్పండి అని వారు ఆనందాన్ని వ్యక్తంచేశారు.

# అద్భుత పథకాలు

## నారాయణ 'ఆయుష్మాన్‌భవ'



మీ చిన్నారుల ఆరోగ్యకరమైన ఎదుగుదల మీ ఆకాంక్షా? అయితే నిశ్చింతగా రండి నారాయణ వైద్యశాలకు! ఖర్చు గోరంత - సంరక్షణ కొండంత.

బిడ్డ పుట్టిన రోజు నుంచి ఏడాది పాటు చిన్నారులు సంపూర్ణ ఆరోగ్యంగా ఎదిగేందుకు నారాయణ వైద్యశాలలోని చిన్న పిల్లల విభాగం అందిస్తున్న అద్భుత యోచన 'ఆయుష్మాన్‌భవ'. చిన్నారులకు మొదటి 12నెలల కాలం ఎంతో విలువైంది. ఆరోగ్యపరంగా క్లిష్టమైంది. ఈ ఏడాదిలో వారికి సరైన వ్యాధి నిరోధక టీకాలు, తల్లిపాల సరఫరా, ఇతర ఆహారపు అలవాట్లతో పాటు ఆరోగ్యాన్ని చక్కగా పరిరక్షిస్తే అదే తల్లిదండ్రులుగా మీరు వారికిచ్చే నిండు నూరేళ్ల బహుమతి. ఇంత విలువైన ఈ 12 నెలలు బిడ్డ సంరక్షణకు నారాయణ ఆయుష్మాన్‌భవ ఓ సరైన మార్గం.

## పథకం ప్రయోజనాలు

ఒక సంవత్సరం పాటు బిడ్డకు వ్యాధి నిరోధక టీకాలు- పుట్టినప్పుడు - OPVO, BCG, HEPBO, **1-6 వారాలకు**, DPT 1/DaPTI, HEPB1, **10 వారాలకు** OPV II, DPT II/, HEP B II, **14 వారాలకు** OPV III, DPT III/, HEP B III **9 నెలలు** MEASLES

ప్రతినెల స్పెషలిస్టు డాక్టర్లచే వైద్య సలహాలు/ చికిత్సలు

సంవత్సర కాలంలో ఒకసారి స్కానింగ్, రక్తశాతం పరీక్ష, ఛాతి ఎక్సరే, మూత్ర, మల పరీక్ష, వ్యాధి తీవ్రతతో వైద్యశాలలో చేరితే డాక్టర్, నర్సింగ్, బెడ్ ఛార్జీలు (జనరల్ వార్డు)లతో పాటు రూ.1,000/- ఖరీదు చేసే వైద్యపరీక్షలు ఉచితం.

ఇంటెన్సివ్ కేర్ (NICU/PICU) యూనిట్‌లో కూడా రాయితీ సౌకర్యం ఉంది. కేవలం రూ.234/- చెల్లిస్తే చాలు ఈ పథకం వర్తిస్తుంది.

## 'నారాయణ' ప్రసూతి సేవ



'మాతృత్వం అనేది ఓ వరం'. . 'గర్భిణీలు సంపూర్ణంగా తెలుసుకోవాలి ఈ నిజం'..
'గర్భిణి స్త్రీల ఆరోగ్యాన్ని పరిరక్షించే విచక్షణ'...
'ఆత్మీయతను పంచే సంరక్షణ'...


నారాయణ ప్రసూతి సేవ

1. మూడో నెల నుంచి ప్రసవం వరకు నిపుణులైన డాక్టర్ల ద్వారా పరీక్షలు.
2. స్కానింగ్, మల, మూత్ర , రక్త పరీక్షలు ఉచితం.
3. కాన్పు సమయంలో సిజేరియన్ ఆపరేషన్ చేయవలసి వస్తే ఉచితం
4. ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం బెడ్ మీద చేరినపుడు మందులు ఉచితం
5. ఈ సేవా పథకానికి కేవలం రూ.1000/- ఒక్కసారిగా కట్టి రిజిస్టర్ చేయించాలి.

మీ పాపాయిని ఆరోగ్యకరంగా ఆహ్వానిద్దాం... కొత్త ప్రపంచంలోకి - ఆ బాధ్యత 'నారాయణ ప్రసూతి సేవది' (NPS)

# అద్భుత పథకాలు

## నారాయణ 'ఆయుష్మాన్‌భవ'



మీ చిన్నారుల ఆరోగ్యకరమైన ఎదుగుదల మీ ఆకాంక్షా? అయితే నిశ్చింతగా రండి నారాయణ వైద్యశాలలకు! ఖర్చు గోరంత - సంరక్షణ కొండంత.

బిడ్డ పుట్టిన రోజు నుంచి ఏడాది పాటు చిన్నారులు సంపూర్ణ ఆరోగ్యంగా ఎదిగేందుకు నారాయణ వైద్యశాలలోని చిన్న పిల్లల విభాగం అందిస్తున్న అద్భుత యోచన 'ఆయుష్మాన్‌భవ'. చిన్నారులకు మొదటి 12నెలల కాలం ఎంతో విలువైంది. ఆరోగ్యపరంగా క్లిష్టమైంది. ఈ ఏడాదిలో వారికి సరైన వ్యాధి నిరోధక టీకాలు, తల్లిపాల సరఫరా, ఇతర ఆహారపు అలవాట్లతో పాటు ఆరోగ్యాన్ని చక్కగా పరిరక్షిస్తే అదే తల్లిదండ్రులుగా మీరు వారికిచ్చే నిండు నూరేళ్ల బహుమతి. ఇంత విలువైన ఈ 12 నెలలు బిడ్డ సంరక్షణకు నారాయణ ఆయుష్మాన్‌భవ ఓ సరైన మార్గం.

## పథకం ప్రయోజనాలు

ఒక సంవత్సరం పాటు బిడ్డకు వ్యాధి నిరోధక టీకాలు- పుట్టినప్పుడు - OPVO, BCG, HEPBO, **1-6 వారాలకు**, DPT 1/DaPTI, HEPB1, **10 వారాలకు** OPV II, DPT II/, HEP B II, **14 వారాలకు** OPV III, DPT III/, HEP B III **9 నెలలు** MEASLES

ప్రతినెల స్పెషలిస్టు డాక్టర్లచే వైద్య సలహాలు/ చికిత్సలు

సంవత్సర కాలంలో ఒకసారి స్కానింగ్, రక్తశాతం పరీక్ష, ఛాతి ఎక్సరే, మూత్ర, మల పరీక్ష, వ్యాధి తీవ్రతతో వైద్యశాలలో చేరితే డాక్టర్, నర్సింగ్, బెడ్ ఛార్జీలు (జనరల్ వార్డు)లతో పాటు రూ.1,000/- ఖరీదు చేసే వైద్యపరీక్షలు ఉచితం.

ఇంటెన్సివ్ కేర్ (NICU/PICU) యూనిట్‌లో కూడా రాయితీ సౌకర్యం ఉంది. కేవలం రూ.234/- చెల్లిస్తే చాలు ఈ పథకం వర్తిస్తుంది.

## 'నారాయణ' ప్రసూతి సేవ



'మాతృత్వం అనేది ఓ వరం'. . 'గర్భిణీలు సంపూర్ణంగా తెలుసుకోవాలి ఈ నిజం'..
'గర్భిణి స్త్రీల ఆరోగ్యాన్ని పరిరక్షించే విచక్షణ'...
'ఆత్మీయతను పంచే సంరక్షణ'...

నారాయణ ప్రసూతి సేవ

1. మూడో నెల నుంచి ప్రసవం వరకు నిపుణులైన డాక్టర్ల ద్వారా పరీక్షలు.
2. స్కానింగ్, మల, మూత్ర , రక్త పరీక్షలు ఉచితం.
3. కాన్పు సమయంలో సిజేరియన్ ఆపరేషన్ చేయవలసి వస్తే ఉచితం
4. ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం బెడ్ మీద చేరినపుడు మందులు ఉచితం
5. ఈ సేవా పథకానికి కేవలం రూ.1000/- ఒక్కసారిగా కట్టి రిజిస్టర్ చేయించాలి.

మీ పాపాయిని ఆరోగ్యకరంగా ఆహ్వానిద్దాం... కొత్త ప్రపంచంలోకి - ఆ బాధ్యత 'నారాయణ ప్రసూతి సేవది' (NPS)

NARAYANA MEDICAL INSTITUTIONS

# వైద్య నారాయణం



## ఆరోగ్య సమాచార స్రవంతి

చీఫ్ పేట్రన్ డా. పి.నారాయణ



**మర్రి విత్తనం చాలా చిన్నది. చెట్టు రూపం దాల్చాక చాలా పెద్దది. మంచి ఆలోచన చిన్నదైనా దానివల్ల జరిగే మంచి అంతా ఇంతా కాదు. నారాయణ వైద్యవిద్య సంస్థ ఆవిర్భావం దీనికి మంచి ఉదాహరణ.**

1999లో ప్రారంభమైన ఈ వైద్య విద్యా సంస్థ శాఖోపశాఖలుగా విస్తరించింది. వైద్య కళాశాలలో అండర్ గ్రాడ్యుయేషన్ (ఎంబీబీఎస్), పోస్టు గ్రాడ్యుయేషన్ (ఎండీ, ఎంఎస్), సూపర్ స్పెషాలిటీ సౌకర్యాలు (డీఎం, ఎంసీహెచ్) కోర్సులొచ్చాయి. దంత వైద్య కళాశాలలో అండర్ గ్రాడ్యుయేషన్ (బీడీఎస్) పోస్టు గ్రాడ్యుయేషన్ (ఎండీఎస్) కోర్సులొచ్చాయి. నర్సింగ్ కళాశాలలో (ఎ.ఎన్.ఎం, జి.ఎన్.ఎం. బీఎస్సీ, పీపీబీఎస్సీ, ఎంఎస్సీ నర్సింగ్) కోర్సులు ఏర్పడ్డాయి. ఫిజియోథెరపీలో (బీపీటి, ఎంపీటి) ఫార్మశీలో బీఫార్మశీ, ఎం ఫార్మశీ, ఫార్మడీ, పారా మెడికల్ కోర్సులతో పాటు యోగా, నేచురోపతి వైద్యసేవలు విస్తరించాయి. అత్యున్నత ప్రమాణాలు సాధించాయి. వైద్య కళాశాలకు అనుసంధానమైన నారాయణ వైద్యశాల 'సత్వరసేవే లక్ష్యంగా, ఆరోగ్య పరిరక్షణే సర్వస్వంగా' సేవకు ప్రతీకగా నిలిచింది. నెల్లూరు జిల్లాతో పాటు పొరుగునున్న జిల్లాలకు ఒక ప్రాంతీయ వైద్య కేంద్రంగా మారింది నారాయణ వైద్యశాల. ప్రస్తుతం ఏదైనా ఒక వ్యాధికి డాక్టర్ని సంప్రదించాలంటే కనీసం 50 రూపాయలైనా ఫీజు చెల్లించాలి. అలాగే వ్యాధి తీవ్రత ఎక్కువై వైద్యశాలలో చేరితే బెడ్‌ఛార్జి, డాక్టర్ ఛార్జీ, నర్సింగు, ఇతర ఛార్జీలు కలిపి కనీసం రూ. 600 నుంచి 700 వరకు చెల్లించాలి. అలాంటిది కేవలం రూ.10 నామమాత్రపు ఫీజుతో నారాయణలో నిష్ణాతులైన ప్రత్యేక వైద్య నిపుణులతో వైద్య చికిత్స చేయించుకోవచ్చు. ఆస్పత్రిలో చేరితే డాక్టరు, నర్సింగు, బెడ్ చార్జీలు పూర్తిగా ఉచితం.

నారాయణ వైద్య కళాశాలలో అన్ని వర్గాలవారికి ఎన్నో పథకాలు ఉన్నాయి. గర్భిణుల కోసం నారాయణ ప్రసూతిసేవ, చిన్నారుల ఆరోగ్యానికి ఆరోగ్యమస్తు, క్యాన్సర్ వ్యాధి నిర్ధారణకు అస్త్ర, పథకాలు ఉపయోగపడుతున్నాయి. ఏదో ఒక ప్రాంతంలో ప్రతిరోజు ఉచిత వైద్య శిబిరాలు, ఆరోగ్య అవగాహన సదస్సులు నిర్వహిస్తోంది. 1500 గ్రామాలకు ఉచిత రవాణ సౌకర్యంతో పాటు ఇంకా ఎన్నో సేవా మార్గాలను అవలంబిస్తోంది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోన్న ఆరోగ్యశ్రీ పథకం అమలులో నారాయణ ఆస్పత్రి అగ్రగామి. మెట్రోపాలిటన్ నగరాలకు దీటుగా వైద్యసేవలు అందిస్తోంది నారాయణ వైద్యశాల. ఇంతటి కృషి వెనుక వ్యవస్థాపకులు డాక్టరు నారాయణ గారి ఆలోచన పట్టుదల, ప్రణాళికలే కారణం. ఆస్పత్రి బహుముఖ అభివృద్ధి వెనుక ఆయన మేథోమథనం ఉంది. అద్భుత నాయకత్వం ఉంది. వీటన్నింటికి మించి గొప్ప సేవాభావం ఇమిడి ఉంది. ఇన్ని ప్రత్యేకతలు సంతరించుకున్న అద్భుతమైన నారాయణ వైద్యశాల సమాచారాన్ని ప్రజలకు ఎప్పటికప్పుడు తెలియజేయాలనే ఉద్దేశంతోనే 'వైద్య నారాయణం' చైతన్య సంచికగా మీ ముందుకొస్తోంది. ఇక దాన్ని ఉపయోగించుకోవడమే తరువాయి.

యాంత్రిక అద్భుతాలు - 2లో.. శస్త్ర విజయాలు - 3లో..
ప్రశ్నకు సమాధానం - 4లో.. తెలుసుకుందాం -5లో..
వైద్య ఆచార్య,
వైద్యశాలలోని విభాగాలు - అధికారులు - 6లో..
కొత్త బలగం - స్పందన - 7లో..
అద్భుత పథకాలు - 8లో

ఆగస్టు 2013 | మొదటి సంచిక | వెల అమూల్యం